క్లుప్తంగా

పొగాకు చూర అత్యధిక ధర రూ.125

టంగుటూరు: పొగాకు చూర అత్యధిక ధర కేజీ రూ.125 పలికింది. స్థానిక వేలం కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల రైతులు సోమవారం పొగాకు చూర బేళ్లు 1012 తీసుకురాగా వాటిలో 999 కొనుగోలయ్యాయి. కనిష్ట ధర రూ.60, సరాసరి ధర రూ.102.74 పలికింది. వేలంలో 10 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నారాయణస్వామి ఆదాయం రూ.83,892

సీఎస్‌పురం(పీసీపల్లి): మండల పరిధిలోని కోవిలంపాడు మిట్టపాలెంలో వెలసిన నారాయణ స్వామి ఆలయానికి ఆదివారం రూ.83892 ఆదాయం వచ్చినట్లు ఈఓ నారాయణరెడ్డి తెలిపారు. టిక్కెట్ల ద్వారా రూ.54400, ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.19260, మహాప్రాకార నిర్మాణానికి రూ.1116, అన్నదానానికి రూ.9116 విరాళాలు వచ్చినట్లు పేర్కొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు కిట్లు పంపిణీ

హనుమంతునిపాడు: మండలంలోని 23 పంచాయతీల్లో పనిచేస్తే ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీఓ జీవీ కృష్ణారావు సోమవారం ఆరోగ్య కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పని ప్రదేశం వద్ద కూలీలకు గాయమైతే వెంటనే ప్రథమ చికిత్స చేసేందుకు కిట్లు ఉపయోగపడతాయన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గ్రామ సర్పంచ్ కత్తిరాజారావు, టీఏలు పాల్గొన్నారు.

మొక్కల నాటడం అందరి బాధ్యత

పామూరు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవక్క పావరం అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో సోమవారం పాముూరుకు చెందిన స్వయంకృషి స్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవక్క పావరం పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

మద్దిపూడి: మద్దిపూడి పడమటి బజారులో బ్రహ్మంగారి ఆలయంలో గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వాముల వారిని పూలమాలలతో ప్రత్యేంగా అలంకరించి పూజలు చేశారు. దారుకుమల్లి బ్రంహారెడ్డి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. రాత్రి స్వామివారి ప్రతిమలను పల్లకిపై ఉంచి ఊరేగించారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు దారుకుమల్లి నర్సమ్మ ఆశీర్వచనం అందజేశారు.

సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌గా రమేష్



బాధ్యతలు స్వీకరిస్తున్న జడ్జి దేశంశెట్టి రమేష్

సింగరాయకొండ: కందుకూరు కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌గా దేశంశెట్టి రమేష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామానికి చెందిన దేశంశెట్టి రమేష్ 2010లో న్యాయవిద్య పూర్తి చేశారు. కందుకూరు కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించి గుర్తింపు పొందారు. జడ్జిల నియామకానికి హైకోర్టు నోటిఫికేషన్ విడుదల చేయడంతో దురఖాస్తు చేసుకున్నారు. 9 మంది హైకోర్టు జడ్జిలతో కూడిన కమిటీ దేశంశెట్టి రమేష్ పేరును ప్రతిపాదించింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్లపాటు ఆయన జడ్జిగా కొనసాగనున్నారు. మండలంలోని అడ్వకేట్లు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

40 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా నల్లగండ్లలో నిర్వహించిన వైద్య శిబిరంలో 40 మందికి వైద్య పరీక్షలు చేశారు. గర్భిణులు, బాలింతలకు రక్తహీనతతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

పామూరు: పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా గడప గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్‌సీపీ సచివాలయ మండల కన్వీనర్, మైనారిటీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్.ఖాదర్‌బాషా అన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. బుక్కాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ఏవిధంగా పథకాలను పేదలకు అందకుండా వారే కాజేశారో వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేందుకు సహకరించాలని బుక్‌లెట్‌లను అందజేశారు. ఓబుల్‌రాజు, దానమయ్య, పలువురు పాల్గొన్నారు.

గ్రామాల ప్రగతితోనే రాష్ట్రాభివృద్ధి



ప్రజాప్రతినిధులకు ప్రశంసపత్రాన్ని అందచేసి సన్మానిస్తున్న ఎమ్మెల్యే బుర్రా



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ భారతి



రేగలగడ్డ సర్పంచ్ వెంకటరత్నంను సన్మానిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, తహశీల్దార్ జగదీష్‌రావు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: గ్రామీణ ప్రాంత అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమనే ఉన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ జె.మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పల్లె ప్రజల సంక్షేమమే, అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను, రైతు భరోసా కేంద్రాలను, హెల్త్ క్లినిక్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసి, అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి జగన్ మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. అన్ని పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను నూరు శాతం సాధించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన 8 గ్రామ పంచాయతీలకు పశంసా పత్రాలను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, జి.ధనుంజయ్, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, విస్తరణ అధికారి అన్నమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం, గుడిపాటిపల్లి గ్రామ సచివాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ టి.దేవసహాయం, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె నారాయణ, కటికల వెంకటరత్నం, ఏఓ మహబూబ్ బాషా, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అధికారులు కేకట్ కట్ చేశారు. ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, ఏపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలోని ఆర్‌కేపల్లి పంచాయతీకి 3 అవార్డులు వచ్చాయి. ఆర్‌కేపల్లి పంచాయతీ నీటి సంవృద్ధి, స్వయం సంవృద్ధిలో మౌలిక సదుపాయాలు, సుపరిపాలన విభాగాల్లో అవార్డులు వచ్చాయి. సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆర్‌కేపల్లి సర్పంచ్ అంబాల లక్ష్మీదేవిని మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించి ఎంపీపీ ముడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు అవార్డులను సర్పంచ్ లక్ష్మీదేవికి అందజేశారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలోని అయ్యలూరివారిపల్లి పంచాయతీ మహిళా స్నేహ పూర్వక గ్రామపంచాయతీగా ఎంపికైంది. ఈ మేరకు ఒంగోలులో జరిగిన వేడుకల్లో కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి అవార్డును అందుకున్నారు. మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీగా జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచి అవార్డు అందుకున్నారు.

పీసీపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పంచాయతీ కార్మికులను సన్మానించారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఈఓఆర్‌డీ మల్లీశ్వరి, మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సర్పంచ్‌లు పరిమి వెంకట్రావ్, చిలకమ్మ, నజీర్ బాషా పాల్గొన్నారు.

మద్దిపూడి: జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారమైందని వైఎస్సార్ సీపీ ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల పంచాయతీరాజ్ వింగ్ కోఆర్డినేటర్, మద్దిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుపరిపాలనే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, పచ్చదనం–పరిశుభ్రతకు పెద్దపీట వేశారన్నారు. అనంతరం వేమవరం, గార్లపేట, ధర్మవరం, రేగలగడ్డ, పన్నూరు పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంస పత్రాలు అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీష్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్‌కే ఖాశింపీరా, కోఆప్షన్ సభ్యుడు కోంద్రు ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ వేముల వెంకట ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి పాల్గొని మాట్లాడారు. ప్రతి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమేగాకుండా ప్రజల ముంగిటకు పాలన అందించడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఉత్తమ పంచాయతీలకు పురస్కారాలు అందజేస్తున్నట్లు ఎంపీడీఓ బ్రహ్మయ్య తెలిపారు.

టంగుటూరు: ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని సచివాలయాల సిబ్బందికి ఎంపీడీఓ అజిత సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. టంగుటూరు మండలానికి వివిధ విభాగాల్లో 27 అవార్డులు వచ్చాయని తెలిపారు. ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పొన్నలూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు కేక్ కట్ చేశారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: జరుగుమల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం నిర్మల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో 9 శాఖలకు సంబంధించి ముగ్గురు చొప్పున 27 మందికి మండల స్థాయి అవార్డులు అందజేశారు. ఎంపీడీఓ పి.రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పల్లెకు పురస్కారం





కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న వేమవరం సర్పంచ్ సుబ్బయ్య, వేంపాడు సర్పంచ్ శోభారాణి



కనుమళ్ల సర్పంచ్ ఇందిర



చింతలపాలెం సర్పంచ్ హరిబాబు

మద్దిపూడి/పొన్నలూరు/సింగరాయకొండ: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు గ్రామ పంచాయతీలకు వివిధ విభాగాల్లో ఉత్తమ పురస్కారాలు ప్రకటించారు. ఈ మేరకు కొండపి నియోజకవర్గంలోని పంచాయతీల సర్పంచ్‌లకు ఒంగోలులో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, డీపీఓ నారాయణరెడ్డి చేతులమీదుగా సోమవారం అవార్డులు అందజేశారు.

➤ పేదరికం లేని, మెరుగైన జీవనోపాధుల గ్రామ పంచాయతీగా మద్దిపూడి మండలంలోని వేమవరానికి జిల్లాలో తృతీయ స్థానం దక్కింది. సర్పంచ్ ముప్పరాజు సుబ్బయ్య, కార్యదర్శి చీయాద్రి నరసింహారావును కలెక్టర్ సత్కరించి పురస్కారం అందజేశారు.

➤ పరిశుభ్రమైన హరిత గ్రామ పంచాయతీ విభాగంలో పొన్నలూరు మండలం వేంపాడు గ్రామానికి జిల్లాలో తృతీయ స్థానం దక్కింది. సర్పంచ్ దాసరి శోభారాణిని కలెక్టర్ సత్కరించి అవార్డు అందజేశారు. సర్పంచ్‌తోపాటు పంచాయతీ సిబ్బందిని ఎంపీడీఓ రత్నజ్యోతి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు అభినందించారు.

➤ సింగరాయకొండ మండలంలోని కనుమళ్ల పంచాయతీని ఉత్తమ అవార్డు వరించింది. సర్పంచ్ మలినేని ఇందిర కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

➤ జరుగుమల్లి మండలంలోని చింతలపాలెం ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. సర్పంచ్ వి.హరిబాబుకు కలెక్టర్ అవార్డు అందజేసి సత్కరించారు.

అర్హులందరికీ భూ పంపిణీ

కనిగిరి రూరల్: ఏడబ్ల్యూ భూములను త్వరగా గుర్తిస్తే అర్హులకు భూ పంపిణీ చేసే ప్రక్రియను వేగవతం చేద్దామని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రతి గ్రామంలో ఏడబ్ల్యూ భూములను గుర్తించాలన్నారు. గ్రేజింగ్ భూములు ఎంతమంది చేతిలో ఉన్నాయో వెలికి తీయాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యున్నతి కోసం ఉన్నత సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. ఆర్డీఓ అజయ్‌కుమార్, ఆరు మండలాల తహసీల్దార్‌లు యు పుల్లారావు, నాగార్జున రెడ్డి, హరిబాబు, ప్రసాద్, బాలకిషోర్, శ్రీనివాసులు, ఆరు మండలాల రెవెన్యూ అధికారులు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, మూడమంచు వెంకటేశ్వర్లు, న్యాయవాది సుబ్రహ్మణ్య, గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కృష్ణారెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు డ్రామాలను ప్రజలు నమ్మరు

- మంత్రి సురేష్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: దళితులను అవమానపరిచేలా వ్యవహరించిన చంద్రబాబును ప్రజలు బంగాళాఖాతంలో కలపడం ఖాయమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్‌పై చంద్రబాబు, తెలుగు తమ్ముళ్లు దాడి చేసిన చర్యను ఉన్మాది చర్యగా అభివర్ణించారు. చంద్రబాబు ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, ధర్మపాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్షాన ప్రజలు ఉన్నారన్నారు. జిల్లాలో ఎక్కడైనా గెలిచే చోట బీసీలకు ఒక్క ఎమ్మెల్యే సీటు ఇచ్చారా అని ఎమ్మెల్యే బుర్రా ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు రెండుసార్లు బీఫాం ఇచ్చి నాల్గు రోజులు కనిగిరిలోనే ఉండి గెలిపించారని తెలిపారు. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంక్‌గా వాడుకున్నారే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. దళితుల ఆగ్రహానికి టీడీపీ కనుమరుగు కావడం ఖాయన్నారు.

కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం

సీఎస్‌పురం(పీసీపల్లి): ప్రజల సహకారంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ ముడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎస్ మురళీ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని నెలలో రెండుసార్లు 104 వాహనం వస్తుందని, వీరి సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి మహిళా గ్రూపులో చేరేలా ప్రోత్సహించాలని ఏపీఎం విద్యాసాగర్ తెలిపారు. నాడు–నేడు పథకం కింద మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నైట్ వాచ్‌మెన్‌లు మంజూరయ్యాయని, వీరు మే 1 నుంచి విధుల్లోకి తీసుకుంటామని ఎంఈఓ జె.ప్రసాద్‌రావు తెలిపారు. వ్యవసాయం పొలాల్లోకి వెళ్లే దారిని అభివృద్ధి చేయాలని ఆనికాలపల్లి సర్పంచ్ చెరుకుపల్లి రాధాకృష్ణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, కో ఆప్షన్ సభ్యుడు పఠాన్ మాబు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

జగనన్నే మా భవిష్యత్‌కు అపూర్వ స్పందన



సర్వే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ప్రతి ఇంట్లో సంక్షేమ లబ్ధిదారుల ఆశీర్వాదం
- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించిందని ఎమ్మెల్యే, టీటీడీ లక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో సోమవారం నియోజకవర్గంలోని ఆరు మండలాలు, మున్సిపాలిటీలోని ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరితో మెగా పీపుల్స్ సర్వే నిర్వహించగా ప్రతి ఒక్కరి నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు చెప్పారు. 15 రోజుల్లో కోటి కుటుంబాలు పాలు పంచుకున్నాయని, సీఎం జగనన్న పాలనకు మద్దతుగా 79 లక్షల మంది మిస్ట్ కాల్ చేశారని తెలిపారు. నియోజకవర్గంలో 4,380 మంది కార్యకర్తలు సైనికుల్లా పని చేసి 69 శాతం కుటుంబాలను కలిసినట్లు వెల్లడించారు. వచ్చే ఐదురోజుల్లో మిగిలిన మొత్తం ఇళ్లలోని లబ్ధిదారులను కలుస్తామన్నారు. నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వదిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి, ఒకేరెడ్డి, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, సీహెచ్ సాల్మన్, కిషోర్, రామనతిరుపతిరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, యక్కంటి శ్రీను, జి.బొర్రారెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, పొలా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు



పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని హాజీస్‌పురం, పాత ఏరువారిపల్లి గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం జరిగింది. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను ఇచ్చారు. తొలుత సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎంపీటీసీ మేడం రమణారెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్లు, మేడం కృష్ణారెడ్డి, మేడం వెంకటేశ్వర్లు రెడ్డి, రొండా ఆదినారాయణరెడ్డి, ఆటోజగన్, మేడం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏరువారిపల్లి అంకాళమ్మ గుడి వద్ద నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి, ప్రభుత్వ పాఠశాలలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులకు భూమి పూజ చేశారు.